


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




సోమవారం 17 ఆగష్టు 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2

# ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి







భానుపురి/ సూర్యాపేట ప్రతినిధి

ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో సూర్యాపేట ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాధి లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గల పలు ముత్యాలమ్మ దేవాలయాలనువారు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు కృష్ణ టాకీస్ సమీపంలోని శ్రీ ఊర ముత్యాలమ్మ దేవాలయం, కూరగాయల మార్కెట్ లోని కోట మైసమ్మ దేవాలయం, బేచిరాగ్ మదారం లో గల శ్రీ ముత్యాలమ్మ దేవాలయం, 1వ వార్డులోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం, 2వ వార్డులోని ముత్యాలమ్మ తల్లి దేవాలయాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాల ని ఆకాం క్షించారు.బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, కొండపల్లి దిలీప్ రెడ్డి, మన్నెం అరుణ మల్లేష్, గుణగంటి హేమ సతీష్, కోడి శిరీష శివ, జహీర్, తన్వీర్ హుస్సేన్, బానోతు సైదులు, శ్రీ దండు మైసమ్మ దేవాలయ చైర్మన్ తంగేళ్ల కర్ణాకర్ రెడ్డి 48వ వార్డు కోట మైసమ్మ దేవాలయ చైర్మన్ ఇండ్ల వీరయ్య, కమిటీ భ్యులు ఈర్ల వాసు, ఎలగందుల లక్ష్మీనారాయణ, కోల నిరంజన్, మారిపెద్ది లక్ష్మయ్య, ఇండ్ల శ్రీధర్, సారగండ్ల శ్రీను, గండు మిన్నయ్య, అర్చకులు శ్రీనివాస చార్యులు పాల్గొన్నారు.16వ వార్డు బేచిరాగ్ మదారం శ్రీ ముత్యాలమ్మ దేవాలయ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎర్రం శెట్టి ఉపేందర్, ఉపాధ్యక్షులు గడ్డం ప్రతాప్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు వల్దాస్ ఏడుకొండలు, కోశాధికారి ఆకారపు పరిపూర్ణచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వల్దాస్ రాజీవ్, కొమరరాజు శివ, సాయి, వెంకటయ్య, గజ్జల రవీందర్, మంతా నాయక్, హనుమంతరావు, నాగమ్మ, మాజీ ఉపేందర్, శివ, నవీన్‌కుమార్‌రెడ్డి, కోటేశ్వరరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు. 1వ వార్డు ముత్యాలమ్మ దేవాలయ అధ్యక్షుడు రావులకొల్లు మల్లేష్, కోశాధికారి రాంబాబు, ప్రధాన కార్యదర్శి రావులకొల్లు మల్లయ్య, కమిటీ సభ్యులు బూర సైదులు, బూర శేఖర్, మనోహర్, సురేష్, శివమణి, లక్ష్మయ్య, దయాకర్, రవి, లింగయ్య, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## బోనాల పండుగను ఆద్యాత్మిక వాతావరణం లో నిర్వహించుకోవాలి



భానుపురి /సూర్యాపేట కల్చరల్

తెలంగాణ సంస్కృతికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్ తెలిపారు. ఆదివారం బోనాల పండుగ ను పురస్కరించుకొని కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని ఆడపడుచులు మాతృమూర్తులకు భారతీయ జనతా పార్టీ మహిళా లోకం తరపున బోనాల పండుగ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.సూర్యాపేట ఊర ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో మన సూర్యాపేటలోని ప్రతి ఆడబిడ్డలు,పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలుతో,సుఖ సంతోషలతో,పసుపు కుంకుమలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

## స్వయంకృషితో యువత రాణించాలి



భానుపురి/సూర్యాపేట టౌన్

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయంకృషితో యువత రాణించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్టాఫీసు ఎదురుగా నిర్వాహకులు షేక్ బాబా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మస్తాన్ బిర్యానీ సెంటర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన ఆహార సేవలను ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ఈ బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించడం అభినందనీయమని, వినియోగదారులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ విశ్వాసాన్ని చూరగొని వినియోగదారుల మన్నలను పొందాలని సూచించారు. నూతనంగా వ్యాపారం ప్రారంభించిన నిర్వాహకులు విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్యూర్ బాస్మతి రైస్ తో బిర్యాని మా ప్రత్యేకత అని ఆహార ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దేవదేవునికి లక్ష తులసి పూజ

భానుపురి/సూర్యాపేట కల్చరల్



జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం బదరీ నారాయణ తిరునక్షత్రం పుట్టినరోజు పురస్కరించుకొని ఆండాళ్ గోష్ఠి భక్తబృందం ఆధ్వర్యంలో లక్ష తులసి పూజ ఘనంగా నిర్వహించారు. అష్టాక్షరి మంత్రాన్ని లోకానికి అందించిన బదరీ నారాయణుడు ఈ శ్రావణమాసంలో అవతరించాడని మోక్షాన్ని పొందగోరే వారికి అష్టాక్షరి మంత్రాన్ని అందించిన ఆ బదరీ నారాయణ స్వామి పుట్టినరోజు వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పూజ అనంతరం భక్తులకు తదియారాధన అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.